ఫారెస్టోళ్లు సాగును అడ్డుకుంటున్నరు

- ఎమ్మెల్యే వివేక్ న్యాయం చేయాలి
- ఆస్నాద రైతుల వేడుకోలు
- చెన్నూర్‌లో రోడ్డెక్కి నిరసన

భూమి ఇప్పించాలని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

చెన్నూర్ టౌన్, జూలై 1 : 60 ఏండ్లుగా భూమి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి అడ్డుకుంటున్నారని, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తమ పక్షాన నిలబడి న్యాయం చేయాలని మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం ఆస్నాద గ్రామ రైతులు వేడుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారుల తీరుపై సోమవారం చెన్నూర్ పట్టణంలోని ప్రధాన రోడ్డుపై నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఆస్నాద గ్రామంలోని సర్వే నంబర్ 582, 730, 732లోని సుమారు 500 ఎకరాల్లో తాము 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని, అటవీశాఖ అధికారులు నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. చెన్నూర్ ఎఫ్‌డీవోకు వినతిపత్రం అందజేస్తే నిరాకరించారని తెలిపారు. సుమారు 150 మంది రైతు కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రాసి పంపిన అధికారిక లెటర్‌ను కూడా ఎఫ్‌డీవో పట్టించుకోవడం లేదని వారు నిరాశచెందారు. అటవీ శాఖ అధికారులు గతేడాది 13 మంది రైతులపై అక్రమంగా కేసులు మోపారన్నారు. రైతుబంధు, రైతుబీమా తీసుకుంటున్నామని, రైతులకు భూమిపై హక్కులేదని, ఈ సీజన్లో విత్తనాలు పెట్టవద్దని ఎఫ్‌డీవో హుకుంజారీ చేశారని, భూమి దగ్గరికి వస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

టీబీజీకేఎస్ కేంద్ర కమిటీలో
బెల్లంపల్లి వాసులకు చోటు

దాసరి శ్రీనివాస్ సిద్ధంశెట్టి సాజన్ వెంకటరమణ రాజనాల రమేశ్

సత్యనారాయణ

బెల్లంపల్లి, జూలై 1 : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీలో బెల్లంపల్లి వాసులకు చోటు దక్కింది. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సముచితస్థానం కల్పించారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శులుగా దాసరి శ్రీనివాస్, సిద్ధంశెట్టి సాజన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్ రమణ, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రాజనాల రమేశ్‌లను ప్రకటించారు. కమిటీలో సముచితస్థానం కల్పించినందుకు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాసరి శ్రీనివాస్ గతంలో శాంతిఖని గని ఫిట్ కార్యదర్శిగా పనిచేశాడు. నిరంతరం కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరించి కార్మికుల మన్ననలు పొందారు. తెలంగాణ ఉద్యమంతో పాటు సంఘం ఆవిర్భావం నుంచి కీలకంగా పని చేస్తున్నారు.

జూన్‌లో 84 శాతం బొగ్గు ఉత్పత్తి

జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జూలై 1: శ్రీరాంపూర్ ఏరియా జూన్‌లో 7గనులు, 2ఓసీపీల్లో 84శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం జీఎం ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీఎం ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. జూన్‌లో శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన 5,34,500 టన్నులకు గాను 4,49642 టన్నుల బొగ్గు ఉత్పత్తి తీసి 84శాతం నమోదు చేశామన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే 6, ఆర్కే న్యూటెక్ గనులు జూన్‌లో 100 శాతం అధిగమించాయని చెప్పారు. ఆర్కే 5లో 88 శాతం, ఆర్కే 7లో 92 శాతం, ఎస్ఆర్పీ 1గనిలో 61 శాతం, ఎస్ఆర్పీ 3లో 70 శాతం ఇందారం 1ఏ గనిలో 80 శాతం, ఎస్ఆర్పీ ఓసీపీలో 98 శాతం, ఇందారం ఓసీపీలో 56 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని వివరించారు. సింగరేణి సంస్థ గడిచిన 3 నెలలు(క్వార్టర్)లో 97శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని చెప్పారు. శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ గనుల్లోకి నూతనంగా 16 ఎస్‌డీఎల్ యంత్రాలు కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు 100శాతం సాధించడానికి కృషి చేయడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంలో డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, పీఎం కాంతారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

విలేకరుల సమవేశంలో మాట్లాడుతున్న జీఎం సంజీవరెడ్డి

స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తాం

శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో అధికారులతో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సమా వేశం నిర్వహించారు. జీఎం సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలో కాంట్రాక్టు ఉద్యోగుల స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ పా ఆదేశాల మేరకు కాంట్రాక్టు కార్మికుల స్క్రీనింగ్ కమిటీ లతో సమీక్షించాలని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల ఆరో గ్య పరిరక్షణలో భాగంగా స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ మురళీ ధర్, ఏజెంట్లు ఏవీ రెడ్డి, డీవైజీఎం అరవిమదరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, ఎంవీటీసీ మేనేజర్ వెంకటరామారావు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలి

మాట్లాడుతున్న మందమర్రి జీఎం మనోహర్

మందమర్రి జీఎం మనోహర్

మందమర్రి, జూలై 1: సింగరేణి మందమర్రి ఏరియాలో వర్షాల కారణంగా కొంత బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందని రానున్న రోజులలో వీలైనంత ఎక్కువగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఏరియా జీఎం ఏ.మనోహర్ అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలోని గతేడాది కంటే ఈ సంవత్సరం గడచిన ఆరు నెలలో 66,045 టన్నుల తక్కువ ఉత్పత్తిని చేయడం జరిగిందన్నారు. వర్షాల వల్ల ఏరియాలోని ఆర్కే ఓసీలో 11 షిఫ్టులు, కేకే ఓసీలో 12 షిఫ్టులలో బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా ఏరియాలో ఇప్పటి వరకు 1944 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలను కల్పించామన్నారు. గడచిన ఆరు నెలల్లో ఏరియాలో 170 మందికి క్వార్టర్లను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మందమర్రిలో 94 శాతం బొగ్గు ఉత్పత్తి

గడచిన జూన్‌లో మందమర్రి ఏరియాలో 94శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు జీఎం మనోహర్ తెలపారు. ఏరియా నిర్ధేశిత లక్ష్యం 2,94,000 టన్నులకు గాను 2,75,169 టన్నుల ఉత్పత్తిని సాధించడం జరిగిందన్నారు. భూగర్భ గనులలో ఏరియాలోని కేకే 5గని నిర్ధేశిత లక్ష్యం 16,500 టన్నులకు గాను 15,920 టన్నులతో 96 శాతం ఉత్పత్తిని సాధించిందని ఆయన తెలిపారు. కాసీపేట గని లక్ష్యం 20,500 టన్నులకు 11,577 టన్నులు, కాసీపేట-2 గని లక్ష్యం 17000టన్నులకు 6,716, శాంతిఖని లక్ష్యం 10,000 టన్నులకు 5,701 టన్నుల ఉత్పత్తిని సాధించామన్నారు. ఆర్కే ఓసీనిర్ధేశిత లక్ష్యం 70,000 టన్నులకుగాను 87,276 టన్నులతో 125శాతం ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. కేకేఓసీ నిర్ధేశిత లక్ష్యం 1,60,000 టన్నులకు 1,47, 979 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని ఆయన తెలిపారు. ఇక్కడ ఏరియా ఎస్‌వోటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైజీఎం కేకే ఓసీ కే.సూర్యనారాయణరాజు, డీవైపీఎం ఆసీఫ్ పాల్గొన్నారు.

చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ప్రకాశ్

సీసీసీ నస్పూర్, జూలై 1: చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితులను సీసీసీ నస్పూర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఏసీపీ ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 30న సాయంత్రం నస్పూర్‌లోని జగదాంబకాలనీకి చెందిన మురికి భాగ్యలక్ష్మి కూరగాయలు కొనుక్కుని ఇంటికి తిరిగి వస్తుండగా జగదాంబకాలనీ రోడ్‌లో ఆమె మెడలో నుంచి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి 49.5 గ్రాముల పుస్తెలతాడు తెంపుకుని పోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీసీసీ నస్పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సీఐ ఆకుల అశోక్ ఆధ్వర్యంలో 3 ప్రత్యేక టీంలను రంగంలోకి దింపారు. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు నిందితులు వాడిన బైక్ గుర్తించి, శ్రీరాంపూర్ ఆర్‌కే-8కాలనీకి చెందిన రాజేందర్, దుర్గం స్వామి లుగా గుర్తించారు. ఇద్దరు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 49.5గ్రాముల బంగారు పుస్తెలతాడు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు. ఈ సమావేశంలో సీఐ ఆకుల అశోక్, ఎస్ఐ రవికుమార్, ఏఎస్ఐ ఇజాజ్, కానిస్టేబుళ్లు సతీష్, నరేందర్, సత్తయ్య పాల్గొన్నారు.

గోలేటి జీఎం కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

112 శాతం బొగ్గు ఉత్పత్తి

బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, జూలై 1: బెల్లంపల్లి ఏరియాలోని గనులు జూన్‌లో 3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 112 శాతంతో 3.36 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్‌లో సాధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరాలు ఉన్నారు.

జీఎంకు వినతి

రెబ్బెన, జూలై 1: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ఏరియా జీఎం రవిప్రసాద్ కు సోమవారం మహిళల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు గోలేటి గ్రామ మాజీ సర్పంచ్ పొటు సుమలత తెలిపారు. గోలేటిలో పందుల బెడద అధికంగా ఉందని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కొరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు ఉన్నారు.

సామాజిక సేవలతోనే గుర్తింపు

సీసీసీ, నస్పూర్ జూలై 1: సామాజిక సేవలతోనే లయన్స్ క్లబ్ సభ్యులకు గుర్తింపు వస్తుందని జిల్లా గవర్నర్ రిక్కల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి సీసీసీలో ప్రోగ్రాం చైర్‌పర్సన్ కొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కో చైర్‌పర్సన్ హనుమండ్ల వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్, నస్పూర్ బ్రాంచి లయన్స్ క్లబ్ 10వ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ బాధ్యతలు చేపడుతున్న వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన శాఖగా గుర్తింపు తీసుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా శ్రీరాంపూర్, నస్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పోరెడ్డి లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా దునికెన సమ్మయ్యగౌడ్, కోశాధికారిగా బీమ్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, క్యాబినెటన్ సభ్యులుగా కే మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా రేగుంట చంద్రశేఖర్, బోర్డ్ ఆఫ్ మెంబర్లుగా ఎన్నికైన ఎస్ శ్రీనివాస రావు, టీ సమ్మయ్య, ధర్మయ్య, రామయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ క్యాబినేట్ కార్యదర్శి వీ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ఇరుకుల్ల ఆనంద్, రీజియన్ చైర్‌పర్సన్ బోడకుంట రాజ మొగిళి, సభ్యులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

తాండూర్, జూలై 1 : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని తాండూర్ ఎస్ఐ సీహెచ్ కిరణ్ కుమార్ అన్నారు. కమ్యూనిటీ సీసీ కెమెరాల కార్యక్రమంలో భాగంగా సోమవారం బోయపల్లి బోర్డు ఎక్స్‌రోడ్ వద్ద ట్రేడర్స్ యజమాని అస్ప రమేశ్ దుకాణం ఎదుట ఏర్పాటు చేసుకున్న ఐదు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నేరాల పరిశోధనకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. యజమాని రమేశ్‌ను పోలీసు శాఖ తరపున అభినందించారు.

బీఎస్ఎన్ఎల్ రూ.249 ప్లాన్

45 రోజుల వ్యాలిడిటీ.. రోజూ 2జీబీ టెలికం ఇండస్ట్రీలో హాట్ టాపిక్

న్యూఢిల్లీ, జూలై 1: దేశీయ ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కొత్త కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఓ నయా ప్లాన్‌ను పరిచయం చేసింది. దీని రేటు రూ.249 మాత్రమే. కాలవ్యవధి 45 రోజులు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో ఉన్న ఈ ఆకర్షణీయ ప్యాకేజీలో రోజూ 2జీబీ డాటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను వినియోగదారులు వాడుకోవచ్చు. అయితే ప్రైవేట్ రంగ టెలికం కంపెనీలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా.. ఇటీవలే తమ ప్లాన్ల ధరలను భారీగా పెంచుతున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ ప్లాన్ ఇప్పుడు టెలికం ఇండస్ట్రీలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. అధిక టారీఫ్‌ల నుంచి ఉపశమనాన్ని కోరుకునే మొబైల్ యూజర్లను ఆకట్టుకునేందుకే బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరకే ఎక్కువ ప్రయోజనాలున్న ఈ ప్లాన్‌ను తీసుకొచ్చిందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. నిజానికి ఇతర టెలికం కంపెనీలు ఇదే ధర (రూ.249)కు రోజుకు 1జీబీ డాటానే ఇస్తుండగా, వ్యాలిడిటీ కూడా 28 రోజులే ఉంటుండటం గమనార్హం. దీంతో బీఎస్ఎన్ఎల్ నూతన ప్లాన్‌లో రోజువారీ డాటా రెట్టింపవడమేగాక, ప్లాన్ గడువు కూడా 17 రోజులు పెరుగుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్ వినియోగదారులకు ఇది గొప్ప ఊరటగానే చెప్పుకోవచ్చు. ఇదిలా వుంటే బుధవారం నుంచి జియో, ఎయిర్‌టెల్.. గురువారం నుంచి వొడాఫోన్ ఐడియా తమ ప్లాన్ల ధరలను దాదాపు 26 శాతం మేర పెంచుతున్నాయి. దీంతో ఒక్కో వినియోగదారునిపై గరిష్ఠంగా రూ.600 భారం పడబోతున్నది.



బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకుంటున్న ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి

ఉన్నత శిఖరాలకు సూచీలు

సెన్సెక్స్ 443, నిఫ్టీ 131 పాయింట్ల వృద్ధి

ముంబై, జూలై 1: దేశీయ స్టాక్ మార్కెట్ల రికార్డుల పరంపర కొనసాగుతున్నది. బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో సూచీలు మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు ముఖ్యంగా ఆసియా, యూరోపియన్ సూచీలు లాభాల్లో మునిగియడంతో దేశీయ మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఒక దశలో 500 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 443.46 పాయింట్లు అందుకొని ఆల్-టైం హైకి 79,476.19 పాయింట్లకు చేరుకున్నది. 30 షేర్ల ఇండెక్స్‌లో 20 షేర్లు లాభపడగా, 10 షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మరో సూచీ నిఫ్టీ 24 వేల పాయింట్ల పైన ముగిసింది. 131.35 పాయింట్లు అందుకొని 24,141.95 వద్ద స్థిరపడింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.4,43,05,344.036 కోట్లకు చేరుకున్నది.

- టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, టీసీఎస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటర్స్, ఐసీఐసీఐ బ్యాంక్‌లషేర్లు లాభాల్లో ముగిశాయి.
- ఎన్‌టీపీసీ, ఎస్బీఐ, లార్సెన్ అండ్ టుబ్రో, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్, యాక్సిస్ బ్యాంక్‌లు నష్టాల్లోకి జారుకున్నాయి.
- ఐటీ అత్యధికంగా 1.84 శాతం లాభపడగా.. టెక్ 1.46 శాతం, కమోడిటీస్ 1.21 శాతం, టెలికమ్యూనికేషన్ 1.03 శాతం, మెటల్ రంగ సూచీలకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.

అంతర్జాతీయ పేమెంట్స్ కోసం..

వివిధ ఆసియా దేశాలతో కలిసి వెళ్తున్న ఆర్బీఐ

ముంబై, జూలై 1: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. మలేషియా, సింగపూర్ సహా నాలుగు ఆసియా దేశాలు కలిసి వేగవంతమైన రిటైల్ పేమెంట్స్ కోసం ఓ వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. 2026లో ఇది అందుబాటులోకి రావచ్చన్న అంచనాలున్నాయి. దేశీయ ఫాస్ట్ పేమెంట్స్ సిస్టమ్స్ (ఎఫ్‌పీఎస్) ఇంటర్‌లింకింగ్ ద్వారా ఓ ఇన్‌స్టంట్ క్రాస్-బార్డర్ రిటైల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి బహుళజాతి ఆలోచన ప్రాజెక్ట్ అయిన నెక్స్‌లో భాగస్వామ్యమైనట్టు ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ (బీఐఎస్) ఇన్నోవేషన్ హబ్ కాన్సెప్టే ఈ నెక్స్. దీని ద్వారా తొలుత భారత్, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్ దేశాల ఎఫ్‌పీఎస్‌ల అనుసంధానం జరుగుతుందని ఆర్బీఐ వివరించింది. ఈ మేరకు జరిగిన ఒప్పందంపై స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లో ఆర్బీఐతోపాటు ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు, బీఐఎస్ సంతకాలు చేశాయి. ముమ్ముందు మరిన్ని దేశాలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతాయని ఆర్బీఐ చెప్పింది.

పూర్తిగా రాని రూ.2వేల నోట్లు

రూ.2వేల నోట్లు పూర్తిగా తిరిగి బ్యాంకులోకి రాలేదని ఆర్బీఐ సోమవారం తెలిపింది. ఇప్పటిదాకా 97.87 శాతం వచ్చినట్టు వివరించింది. ఇంకా రూ.7,581 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని చెప్పింది. గత ఏడాది మే 19న రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు వీటి విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉన్నది. అయితే జూన్ 28 నాటికి ఇది రూ.7,581 కోట్లకు పడిపోయినట్టు ఆర్బీఐ తెలిపింది. దీంతో 97.87 శాతం రూ.2వేల నోట్లు తిరిగి బ్యాంకుల్లోకి వచ్చేశాయని పేర్కొన్నది. ఈ పెద్ద నోట్ల మార్పిడికి ప్రస్తుతం హైదరాబాద్‌సహా దేశంలోని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో వీలు కల్పించారు. 2016 నవంబర్‌లో రూ.1000, రూ.500 నోట్ల రద్దు నేపథ్యంలో ఈ రూ.2000 నోట్లు పరిచయమైన సంగతి విదితమే.

కొత్త ఈడీల నియామకం

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ఆర్నాబ్ కుమార్ చౌధరి, చారులతా ఎస్ కార్‌లను నియమించినట్టు ఆర్బీఐ వెల్లడించింది. ఈ ఇరువురూ మూడేసి శాఖలను పర్యవేక్షిస్తారని కూడా ప్రకటించింది. కార్ నియామకం సోమవారం నుంచే అమల్లోకి రాగా, చౌధరి నియామకం మాత్రం జూన్ 3 నుంచే వర్తిస్తుంది.

యంగ్‌వన్‌లో దుస్తుల తయారీ!

కంపెనీ చైర్మన్ కిహాక్ సంగ్ వెల్లడి

గీసుగొండ, జూలై 1: వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్లాంట్లో త్వరలో దుస్తుల తయారీని ప్రారంభించనున్నట్లు యంగ్‌వన్ కంపెనీ చైర్మన్ కిహాక్ సంగ్ తెలిపారు. ప్లాంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం 297 ఎకరాల భూమి కేటాయించినట్లు, పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి గత ప్రభుత్వమే అన్ని రకాల అనుమతులు మంజూరు చేసిందన్నారు. వెయ్యి కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, తద్వారా 11 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఈ యూనిట్‌లో స్పోర్ట్స్, డ్రెస్ మెటీరియల్స్, జర్కిన్స్, సూట్స్ తదితర దుస్తులు తయారుకానున్నాయి. అలాగే శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ తీసుకుంటున్న మహిళల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎన్‌సీసీకి 335 కోట్ల ఆర్డర్

హైదరాబాద్, జూలై 1: రాష్ట్రానికి చెందిన ప్రముఖ సంస్థ ఎన్‌సీసీ లిమిటెడ్ ఆర్డర్లు ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. గడిచిన నెలలో రూ.335 కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ ఆర్డర్లు బిల్డింగ్ డివిజన్ నుంచి వచ్చాయని తెలిపింది. వీటిలో అంతర్జాతీయ ఆర్డర్లు లేవని పేర్కొంది.

పతంజలి ఫుడ్స్ చేతికి పీఏఎల్ పర్సనల్ కేర్

డీల్ విలువ రూ.1,100 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 1: యోగా గురువు బాబా రాందేవ్ నేతృత్వంలోని పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ (పీఏఎల్)కు చెందిన హోం, పర్సనల్ కేర్ వ్యాపారాన్ని తమ సొంతం చేసుకున్నట్టు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. ఈ అంతర్గత లావాదేవీ విలువ రూ.1,100 కోట్లుగా పేర్కొన్నది. ఐదు విడుతల్లో ఈ చెల్లింపులు జరుగుతాయి. కంపెనీ వాటాదారులు, రుణదాతల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ ఉంటుంది. అలాగే దీనికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం రావాల్సి ఉన్నది. ప్రధాన ఎఫ్ఎంసీజీ కంపెనీగా ఎదగడానికే ఈ డీల్‌కు దిగినట్టు దేశీయ వంటనూనెల తయారీ దిగ్గజ సంస్థల్లో ఒకటిగా ఉన్న పతంజలి ఫుడ్స్ సంస్థ తెలిపింది. కాగా, ప్రస్తుతం పతంజలి ఫుడ్స్ ప్రమోటర్లలో పీఏఎల్ కూడా ఒకటిగా ఉన్నది. ఇక ఈ డీల్‌తో హెయిర్ కేర్, స్కిన్ కేర్, డెంటల్ కేర్, హోం కేర్ వ్యాపార విభాగాలు పతంజలి ఫుడ్స్ కిందకు వస్తాయి. ఈ డీల్ ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరు కల్లా పూర్తవగలదన్న ఆశాభావాన్ని పతంజలి ఫుడ్స్ సీఈవో సంజీవ్ ఆస్తానా వ్యక్తం చేశారు.

మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

గ్రామీణ ప్రాంతాలకు విస్తరించండి!

మైక్రోసాఫ్ట్‌కు మంత్రి శ్రీధర్ బాబు సూచన

హైదరాబాద్, జూలై 1 (నమస్తే తెలంగాణ): మైక్రోసాఫ్ట్ తన కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. డాటా సెంటర్ల విస్తరణ పనులు వచ్చే ఏడాదినాటికి పూర్తి చేయాలని తనను కలిసిన మైక్ర